# SANCTIFICATION
# (పరిశుద్ధపర్చబడుట)

## సమాధానమునకు కర్తయైన దేవుడు మిమ్మును సంపూర్తిగా పరిశుద్ధపరచును. 1 థెస్స 5:23

ఒకసారి మనము ప్రభువైన యేసు క్రీస్తు ఆత్మ ద్వారా విశ్వసించిన తరువాత ఆయన ఆత్మ మన ఆత్మతో గూడ పనిచేయును.మన యందు విశ్వాసమును భద్రపరచుకొనుచు ఆయన పనిచేయుటకును, ఆయనకు మంచి సంతోషము కలిగించుటకు యిష్టపడునట్లు చేయు క్రియ పరిశుద్ధపరచబడుట అనబడును. పరిశుద్ధత అనగా"ప్రత్యేకించబడుట" అని అర్థము."పరిశుద్ధత" అనుపదము "పరిశుద్ధపరచుట"అను మాట నుండి ఉద్భవించినది.ప్రత్యేకించబడుట. లోకములో నున్నను లోకసంబంధులము గాకుండుట.

మనము మంచి పనులు చేయుదుమా అను ప్రశ్నలేదు. మనము మంచి పనుల వలన రక్షించబడలేదు.ఎఫెసి 2:8-9. క్రీస్తు నడిచినట్లు నడుచుచూ క్రీస్తు చేసినట్లు చేయుటకు మనము రక్షించబడి యున్నాము. మరియు వాటి యందు మనము నడుచు కొనవలెనని దేవుడు ముందుగా సిద్ధపరచిన సత్క్రియలు చేయుటకై మనము క్రీస్తు యేసు నందు సృష్టింపబడిన వారమై ఆయన చేసిన పనియై యున్నాము. ఎఫెసి 2:10. క్రీస్తు ప్రేమ యందు మనను మాదిరిగా నుంచు కొనుటయే క్రైస్తవ్యము.

మన పాపశరీరము ఆయన చిత్తమును నెరవేర్చనీయదు.సాతాను స్వరమును, ఈ పాప లోకములోనివి వినుటకు అది ఎల్లప్పుడు మనతో పోరాడుచుండును. రోమా 7 చదినచోన మనలో ఎట్లు పోరాటము జరుగుచున్నదో చూడగలము లేక మన స్వంత జీవితమును చూచుకొనవచ్చును. క్రీస్తు ననుసరించుటకు సువార్త బలము పొందుటకు మనము దేవుని వాక్యము చదువుట అవసరమైయున్నది. దేవుని సంతోషపరచుట యెట్లో తెలిసికొని, సత్క్రియలు చేయుట ఎట్లో తెలిసికొనుటకు మనం దేవుని వాక్యం చదివి, ధ్యానించవలెను. ఈ కరపత్రమునందు మనము ఒక ఉదాహరణ గమనించుదము, బహు భార్యాత్వం పాపమా? లేక మరో విధమైన వివాహమా?

## వివాహము సువార్త ద్వారా నిర్వచించబడెను.

బహు భార్యాత్వము పాపమా, కాదా అని నిర్ణయించుటకు దేవుని వాక్యమును సంప్రదించవలెను. దేవుడు హవ్వను ఆదాముకిచ్చుట ద్వారా అది సువార్తలో వివాహ వ్యవస్థగా వ్రాయబడెను.ఆ విధంగా సువార్త వివాహమును నిర్వచించినది.వివాహ విషయములో ఏది పాపమో గూడ సువార్త తెలుపుచున్నది. సర్వసృష్టికర్తయైన దేవుడు ఏది మంచిదో, ఏది చెడ్డదో తన స్పష్టమైన వాక్యం ద్వారా మనకు చెప్పుచున్నాడు.మనము ఆయన మాట వినవలెను, ఎందుకనగా మనకు ఏది మంచిదో, మన జీవితము పట్ల ఆయన ఉద్దేశమును తన వాక్యం ద్వారా తెలుపుచున్నాడు.

వివాహము మానవుల ఆచారమును బట్టి మానవుల ద్వారా వచ్చినది కాదు, అది దేవునిచే ప్రతిష్ఠించబడిన వ్యవస్థ. ఏదెను వనములో హవ్వను ఆదాముకిచ్చుట ద్వారా స్త్రీ పురుషుల బాంధవ్యమును నెలకొల్పునట్లు వివాహము జరిగించెను. ఆరవ దినమున ఆదాము ప్రక్కటెముక నుండి అవ్వను సృజించెను. ఆమెను పురుషునికి సహాయముగా చేసెను."కాబట్టి పురుషుడు తన తండ్రిని, తల్లిని విడిచి, తన భార్యను హత్తుకొనును. వారు ఏక శరీరమై యుందురని"దేవుడు చెప్పెను. ఆ.కాం:2:24. ఈ వాక్యము ద్వారా దేవుడు ఒక పురుషుడు, ఒక స్త్రీ కలిసి యుండునట్లు వివాహము నిర్ణయించెను. ఒక పురుషుడు "భార్య పట్ల నమ్మకము"గా నుండుట ఇద్దరు మనుష్యుల యొక్క వ్యక్తి గత సంబంధమై యున్నది. "వారు ఏకశరీరమై యుందురు"అను వాక్యము దేవునిచే గుర్తించబడి యున్నది. ఒక పురుషునికి స్త్రీకి మధ్యనున్న బాంధవ్యములో మరొక స్త్రీని చేర్చినచో అది సువార్తను విశాల పరచినట్లుండును. ఈ విషయము సువార్త యొక్క ఇతర భాగములలో గూడ నొక్కి చెప్పబడినది.

ప్రభువు ఆదికాండములో ఏదెనులో చెప్పిన విషయము మరలా ఎత్తి చెప్పుచున్నాడు,"ఇందువలన పురుషుడు తన తండ్రిని, తల్లిని విడిచి తన భార్యను హత్తు కొనును.వారిద్దరు ఏకమగుదురు,---- అందువలన ఇక మీదట వారు ఇద్దరుగాక ఒక్కరై యుందురు. దేవుడు జతపరచిన దానిని ఏ మనుష్యుడు వేరుచేయగూడదు.మత్త 19:5-6.ఇద్దరు,ఒకటిగా నుండురని మన ప్రభువు నిర్వచించెను. మూడవ వ్యక్తిని ఈ ఒక్కరిగా నున్న వారికి జతపరచినచో,ఒక్కటిగా జతపరచబడిన వీరి బాంధవ్యము (సంబంధము) చెడగొట్టును.ఇది ఒక స్త్రీ వలన, లేక డబ్బు కొరకు శరీరమునను అమ్ముకొను వారివలన,ఇతర భార్యల వలన చెడిపోవును.

ఒకవేళ ఒకరు+ఒకరు=ఒకరు అనుసందేహము కలిగినచో సువార్తను పరిశీలించవలెను.1కొరిం 7వ అధ్యాయంలో పౌలు వివాహము నందలి సమస్యలు, మొదటి వివాహమును గూర్చి చెప్పుచున్నాడు.పాపము వలన శోధించబడకుండనట్లు ప్రతిపురుషుడు సొంత భార్యను, ప్రతి స్త్రీ సొంత భర్తను కలిగి యుండవలెను.భర్త భార్యకు, భార్య భర్తకు వివాహ సంబంధమైన హక్కును యివ్వవలెను.భార్యకు తన స్వంత శరీరముపై హక్కు లేదు గానీ భర్తకు గలదు. అట్లే భర్తకు తన స్వంత శరీరముపై హక్కు లేదు గానీ భార్యకు గలదు. 1కొ 7:2-4.ఇక్కడ పౌలు "అతని స్వంత, ఆమె స్వంత" అని చెప్పుచున్నాడు. ఈ వాక్యములు భార్యభర్తలో దేనిలోనైనా

భాగస్వాములని తెలుపుచున్నవి. ఈ నియమములు ఇతరుల శరీరముపై భాగస్వామ్యము లేదని నిశ్చయమగుచున్నది.ఒక పురుషుని శరీరముపై ఇద్దరు లేక ముగ్గురు స్త్రీలు అధికారము కలిగి యుండుట అనునది సువార్తను,తారుమారు చేయుచున్నది. ఒక పురుషుని యొక్క భార్యలు ప్రతి ఒక్కరు స్వంత భర్తను ఎట్లు కలిగి యుందురు? సువార్త స్పష్టమైయున్నది.అతని స్వార్ధమునకు సంబంధించిన కారణములను బట్టి అతనికి ఏమి కావలెనో అను గలిబిలి పురుషునిలోనే యున్నది.

పౌలు థెస్సలోని కయులకు ఈ వివాహము అను అంశముపై వ్రాసియున్నాడు." మీరు పాపపు మత్తులో పడకుండ పరిశుద్ధులై యుండుట దేవుని చిత్తము, పరిశుద్ధతతోను, గౌరవముతోను తన భార్యను ఎట్లు స్వీకరించవలెనో మీకు తెలియును. దేవుని ఎరుగని అన్యుల వలె వ్యభిచారవాంఛతో నుండ రాదు."1థెస్స 4:3-5. ఒక భార్య పరిశుద్ధముగాను, మర్యాదగానుండవలెనను వాక్యము భర్త ఎట్లుండవలెనో స్పష్టపరచుచున్నది. క్రొత్త నిబంధనలోని ఈవాక్య భాగములు ఈ అంత్య దినములలో జీవించుచున్న మనకు ప్రభువు మరలా వచ్చు వరకు ఎట్లుండవలెనో హెచ్చరించుచున్నవి. మనమాయన వాక్యము నందు కొనసాగినచో, మనమాయన శిష్యులుగా నుండి సత్యమును గ్రహింతుము. ఈ సత్యము మనలను స్వంతంత్రులుగా చేయును. మనము సువార్తను మరొక విధంగా మార్చినయెడల అది మన స్వంత పతనమునకే. యోహా 8:31-32, 2 పేతురు 3:16.

సువార్త స్పష్టపరచునట్లుగా బహు భార్యాత్వము పాపమై యున్నది.ఒక పురుషునికి ఒక స్త్రీ భార్యగా నుండుట దేవుని చిత్తము.

**<u>ఇప్పుడు సమర్ధించబడు బహు భార్యాత్వమును పాత నిబంధనబహు భార్యాత్వమును ఖండించుచున్నాము.</u>**

దావీదు, సలోమోను బహు భార్యాత్వమునుపాటించినందున, సంఘములో యిప్పుడు బహు భార్యాత్వముండ వచ్చునని కొందరు చెప్పుచున్నారు. దేవుడు గత పేరాలలోను, ఇతర వాటి యందును వివాహము విషయమై స్పష్టపరచిన విషయమును మనము మొట్టమొదటిగా జ్ఞాపకము చేసికొనవలెను. పాత నిబంధనలోని ఏ బహుభార్యాత్వమైనను చారిత్రాత్మకముగా సువార్త భాగము.ఆది.కాం.30లో తన కంటే తామారు చాల నీతిగలదని యూదా తెలిపెను, ఆమెతో తాను వ్యభిచరించినందున కాదు గానీ, నేను నాకుమారుడైన షెలాను ఆమెకియ్యలేదు గనుక ఆమె నీతిమంతురాలని చెప్పెను. ఆది.కాం.38:26. యూదా తలంపు ద్వారా ఆమెతో పాపము చేసినను, మనమెవరముచెప్పనట్లు చెప్పెను గానీ ఆమె వేశ్యఅనెనా?

బహుభార్యాత్వము గూర్చి చరిత్రలో చెప్పబడిన భాగములు తెలిసి కొన్నచో, బహు భార్యాత్వము వలన ప్రజలకు ఎట్టి కష్టములు కలుగునో తెలియును. మొదటిగా బహుభార్యలు గల చెడ్డవాడైన లెమెకును గూర్చి తెలిసికొన్నచో తన భార్యలతో గొప్పగా చెప్పుకొనుట ఎంత చెడ్డదో.ఆ.కాం. 5:23-24.

**<u>(What should we done today in the cases of polygamy?</u>**

**<u>ఇప్పుడు జరుగుచున్న బహుభార్యాత్వము విషయంలో ఏమి చేయవలెను?)</u>**

బహు భార్యలుగల ఒక మనుష్యుడు మన సంఘములో చేరుటకు ఆశించినచో, సువార్తలో చెప్పబడిన వివాహమును అతడు సమర్ధించవలెను. ఒకరు మన సంఘ సభ్యుడుగా నుండవలెనన్న దేవుని వాక్యము నందలి సత్యమును సమర్ధించి, దేవుని చిత్తమునకు తగినట్లు జీవితమును మార్చుకొనవలెను.

బహు భార్యాత్వమను సాతాను గూడు నుండి ఒకరు స్వేచ్ఛగా నుండుట సుళువైన పనికాదు. కానీ దీనికొక గురి వుండవలెను. అనేక సందర్భాలలో మొదటి భార్య,"భార్య"అను బిరుదుకు చట్టపరమైన హక్కు కలిగి యుండును. ఎందుకనగా అతడు ఇతర స్త్రీల వలన సంతానం కలిగియున్నాడు, సువార్త వివాహముగా అంగీకరించని సంబంధము నందు కొనసాగవలెనని అర్ధం కాదు.ఇతర స్త్రీ ద్వారా అతడు తండ్రి యై కలిగిన పిల్లల పట్ల ముద్రించుట (భద్రపరచుట) కొనసాగెడిది. దేవుడు వాటిని వ్రాయించినను, మనము అనేక సంఘటనలను, పనులను బైబిలు చారిత్రక అంశములను మర్చిపోవుచున్నాము.వెళ్ళి ఆలాగు చేయుమని ఆయన మనతో చెప్పలేదు, చారిత్రకంగా చెప్పబడిన అంశములు అందరికి మంచి మాదిరి విషయములు కావు. పాపమెట్లు జరుగునో తెలుపు మాదిరి విషయములు. ఎందుకనగా ఇది చెడుగు అని చెప్పబడిన వాటిని దేవుడు ఆటంకపరచడు.సువార్త భాగములలో మనము ఎట్లు జీవించవలెనో చెప్పబడిన విషయములను తృణీకరించక,చారిత్రాత్మకముగా తర్జుమా చేసి కొనవలెను.

ఉదాహరణకు, సీసెరా అనుమానించక యాయేలు గుడారమున నేలపై నిద్రించు చుండగా, అబద్ధమాడి, అతనిని యాయేలు గుడారపుమేకును అతని కణతల గుండా దిగగొట్టి చంపిన. మనము అబద్ధమాడి చంపవచ్చునా? 4:17-22. బహుశా అట్లు చేయరాదు.5వ ఆజ్ఞ "నరహత్యచేయవద్దు" అని చెప్పుచున్నది. సువార్త పాఠములు గూడ అబద్దమాడరాదు మోసము చేయరాదని చెప్పుచున్నవి. ఒకరితో ఒకరు అబద్ధమాడకుడి ----కొలస్సీ 3:9.

లేనిచో ఎఫ్తా అనిశ్చయమైన ప్రమాదము చేసి తన స్వంత కుమార్తె విషయములో నిర్ణయించినట్లు చేయవచ్చునా? న్యా.ప. 11:30-40. చేయరాదు. మన మాట ఔనంటే ఔను, కాదంటే కాదని యుండవలెనని యేసు చెప్పెను.

అబ్రహాము తన భార్య శారా విషయం అబద్ధమాడినది ఆలోచించుడి, ఐగుప్తు రాజుతోను,గెరారు రాజుతోను, శారా తన సహోదరి యని అబద్దమాడెను? ఆ.కాం.12.40. దీనికి మనము అబద్దమాడవలెనని అర్ధమా? చెప్పబడినది తప్పు అని దేవుడు ఎల్లప్పుడూ ఆటంకపరచడు. కానీ ఆయన సువార్త ద్వారా మనకు స్పష్టముగా చెప్పెను. బాధ్యత కలిగి యుండవలెను. అతడు వారిని భార్యలుగా స్వీకరించెను గనుక. అనేకమంది భార్యలుగల యితడు చేయుపని తప్పక తన సంఘసేవకునికి తనకు మధ్య జరుగవలెను. వివాహ సంబంధమైన పాన్పు ఒక్క భార్యతోనే యుండవలెను.ఒకవేళ అతడు తన యితర భార్యకు ఒక మంచి క్రైస్తవ భర్తను వెదుకును. ఒకవేళ కొంత కాలము వేరొక భార్యను వెదుకును.ఒకవేళ కొంతకాలము వేరొక భార్య , పిల్లలతో ప్రత్యేకమైనయింటిని కలిగియుండవచ్చు. ఏదైన ఒక సందర్భంలో అతనికి సంఘసభ్యునిగా చేర్చుకొన్నచో, అతడు దేవుడు నియమించిన వివాహమును తన గృహములో కొనసాగించవలెను. పూర్వము భార్యలుగా గుర్తించబడిన వారికి, వారి పిల్లలకు చేయబడిన పనులు ప్రేమతో చేసినట్లు వారు గుర్తించవలెను. ఇది ఒక మంచి పరిశుద్ధ స్థాయిగా గుర్తించబడును. అతడు దేవుని చిత్తము చేసినచో దేవుని వాక్యమును వినునట్లు ప్రోత్సహించబడవలెను. సంఘకాపరి క్రమము తప్పక అతని దర్శించి, తగిన వాక్యభాగముల ద్వారా అతనికి సహాయపడవలెను.

ఒకవేళ సంఘములో ఒకడు ఇతర భార్యలను కలిగియున్నచో,ప్రభువు మత్తయి 18 లో చెప్పిన దానితో సంబంధము కలిగి యుండవలెను. ఇది తప్పక దేవుని వాక్యమునకు లోబడినట్లుండి, సంఘము యదార్ధతను కలిగి పాపముచేసిన వానిపట్ల ప్రేమచూపును.

**ముగింపు:**

వాక్యము స్పష్టమై యున్నది. వివాహము క్లుప్తముగా ఒక పురుషుడు ఒక స్త్రీ అని నిర్వచించబడెను. వారు మిక్కిలి సంబంధముగా, ఎవరితోను భాగస్వామ్యం కలిగి యుండని విధముగా, భాగస్వామ్యము కలిగి యుందురు. దావీదు, సలోమోను ఇతర స్త్రీలను భార్యలు గా చేసికొన్నట్లు, చేయమని సువార్త ఎప్పుడూ చెప్పలేదు. పైగా అది "స్వంత భర్త" మరియు" స్వంత భార్య" అని చెప్పుచున్నది. క్రైస్తవ సంఘములో భాగమైయుండవలెనన్న, లేక సంఘములో సభ్యత్వము కలిగి యుండవలెనన్నచో,దేవుని వాక్యంలోని సత్యమును ఘనపరచి,అతని జీవితము దేవుని వాక్యమునకు తగినట్లు చూచుకొనవలెను.

లోపలి నుండి, బయటి నుండి వచ్చు ద్వేషపూరితమైన దాడి నుండి దేవుడు మనలను భద్రపరచునుగాక. ఆయన తన సత్యము నందు మనలను పరిశుద్ధ పరచును గాక.